వైసీపీ స్టిక్కర్లు, టీషర్టులు, టోపీలను తరలిస్తూ పట్టుబడ్డ వాహనం

విశాలాంధ్ర-హుకుంపేట : ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి వైకాపా పార్టీ తరుపున ప్రచారం చేపట్టేందుకు తారస్ వాహనంలో తరలిస్తున్న ప్రచారానికి సంబందించిన స్టిక్కర్, టోపీలను అదుపులోకి తీసుకున్నట్లు ఎంపీడీవో, మోడల్ కోడ్ ఆఫ్ కండాక్ట్ అధికారి వెంకటరావు పేర్కొన్నారు. దీనిని సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో శుక్రవారం కామయ్య పేట కూడలి వద్ద ఉదయం తారస్ వాహనంలో వైకాపా పార్టీ తరుపున ప్రచార నిమిత్తం ప్రజలకు పంపిణీ చేసేందుకు గోనె సంచులతో పార్టీ గుర్తులు ఉన్న టీషర్ట్స్-752, పార్టీ గుర్తులు కలిగిన 2000 టోపీలు, వైకాపా పార్టీ స్టికర్ ప్యాకెట్-22000 మరియు మరికొన్ని సామాగ్రిని గుర్తించి తాయ కారును కారు డ్రైవర్ మాధవరావును పట్టుకొని స్థానిక సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ సతీష్‌లు అప్పగించామని తెలిపారు. ఈవిషయంపై పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేపట్టిన ట్లు సిఐ తెలిపారు. అనుమతులు లేకుండా ప్రచారాలకు వాహనాలు తరలించిన, పార్టీల స్టికర్లు అందించిన, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రాపిడ్ యాక్సన్ సిబ్బంది చోడిపల్లి రాము, నరంజన్ కుమార్, దీలిఫ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు అతుల్‌కుమార్ అంజన్‌కు శ్రద్ధాంజలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

విశాలాంధ్ర-అరుకు : రైతు సమస్యలపై గళమెత్తిన మహా దేశాలి,భారతదేశ రైతాంగ ఉద్యమాల్లో అగ్రభాగాన ఉండి నడిపించిన కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ ఇక లేరు అన్న వార్తతో వినడానికి బాధగా ఉందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు గద్గద స్వరంతో అన్నారు. శుక్రవారం వేకువ జాము రెండున్నర గంటల సమయంలో లక్నోలో క్యాన్సర్ ఆసుపత్రి నందు తుది శ్వాస విడిచారని తెలిపారు. ఈసందర్భంగ శుక్రవారంపాలకొండ మండలం కొండాపురం గ్రామంలో అఖిల్‌కుమార్ అంజన్ చిత్రపటానికి పూలేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ భారత రైతాంగ ఉద్యమానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామూర్తి నాయుడు గ్రామ అధ్యక్షులు బలగలక్ష్మి నాయుడు, లంక మోహన్ రావు, మజ్జి సన్యాసినాయుడు, గోవిందరావు తదితరులు ఉన్నారు. రైతు సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన డాక్టర్ స్వామినాథన్ కమిటీ కమిషన్‌లో మెంబర్‌గా, కరోనా కష్టకాలంలో ప్రపంచాన్ని నివ్వెరపరిచే విధంగా ఎంతో శాంతియుతంగా ఢిల్లీ నడిబొడ్డున 13 నెలల కాలం పాటు జరిగిన రైతాంగ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ మహనీయుని త్యాగనిరతకి నివాళులర్పించారు.

ఈనెల 4 నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ

అరకు ఎన్నికలరిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ వి. అభిషేక్

విశాలాంధ్ర-అరకులోయ : ఈనెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు అరకులోయ కంఠాబంసు గుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ చేయడం జరుగుతుందని అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 9.00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న 2145 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసారని చెప్పారు. ఇతర జిల్లాల ఉద్యోగులు 740 మందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ఈనెల 5 నుండి 8వ తేదీ వరకు అవకాశం కల్పించామన్నారు. పోస్టల్ బ్యాలెట్ పొందిన ఉద్యోగులు అందరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేసారు. అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకుని పటిష్టమైన ప్రజాస్వామ్యానికి పునాదులు వేయాలని సూచించారు.

ఈనెల 4, 5 తేదీలలో హెూమ్ ఓటింగ్ : అరకులోయ నియోజక వర్గం పరిధిలోని ఆరు మండలాలలో ఈనెల 4,5 తేదీలలో హెూమ్ ఓటింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నామన్నారు. ఎంపికైన 46 మంది 85ఏళ్ల పైబడిన వృద్ధులకు, వికలాంగులు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా మూడు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. హెూమ్ ఓటింగ్ బృందాలు వృద్ధులు, వికలాంగులు రహస్యంగా ఓటును వేసే విధంగా తగిన ఏర్పాట్లు చేస్తారని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులు, వికలాంగులు హెూం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేసారు.

విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : అల్లూరి జిల్లా ముంచింగిపుటు మండలంలో గల కుమ్మడ పంచాయతీ పూలబంద గ్రామంలో గల గిరిజన యువకుడు కూలి పని నిమిత్తం భీమవరం రొయ్యల చెరువులో వెళ్లి కూలి పనిచేస్తూ విద్యుత్ షాక్ కు గురై శవమై ఇంటికి తిరిగొచ్చిన విషాదకర ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లాలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి మృతుడి కుటుంబ సభ్యులు అందించిన వివరాలీలా ఉన్నాయి. ముంచింగిపుట్టు మండలంలోని కుమడ పంచాయతీలో గల పూలబంద గ్రామానికి చెందిన కొర్రా వెంకటరావు (21) అనే గిరిజన యువకుడు ఇంట్లో ఆర్థిక పరిస్థితి బాగు లేక చదువులకు పీజులు కట్టలేక తూర్పుగోదావరి జిల్లాలోని భీమవరంలో గల రొయ్యల చెరువులో గత 7 నెలల క్రితం చేరాడు. చెరువులో రోజు కూలి పనిచేస్తూ దాంట్లో వచ్చిన కొంత సొమ్ము తల్లిదండ్రులకు పంపిస్తూ కొంత డబ్బులు దాచుకుంటూ తన చదువుల కోసం వెచ్చించే వాడు. రొయ్యల చెరువులో కూలి పని చేస్తున్న క్రమంలో గురువారం ఉదయం ఆకస్మికంగా వెంకట్రావుకు విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు రొయ్యల చెరువు యాజమాని తెలిపినట్లు మృతుని తల్లిదండ్రులు కామేశ్వరరావు, జులాయి తెలిపారు. చెరువు యజమాని ఆధ్వర్యంలో అంబులెన్స్ ఏర్పాటు చేసి ఇద్దరు వ్యక్తుల ద్వారా గురువారం రాత్రి వెంకట్రావు స్వగ్రామానికి మృతదేహాన్నీ తరలించారు. అయితే మృతుడి తల్లిదండ్రులు కామేశ్వరరావు, జులాయి కుమారుడి మృతదేహాన్నీ చూసి తల్లడిల్లిపోయారు. దీంతో రోదనలు మిన్నంటాయి. అయితే అంబులెన్స్ నుంచి మృతదేహం దింపే ప్రయత్నం చేయగా కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. తమకు న్యాయం చేసేంతవరకు అంబులెన్స్ నుంచి మృతదేహాన్నీ దింపేదే లేదని అంబులెన్స్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. కొంతసేపు భీమవరం నుంచి మృతదేహంతో వచ్చిన వ్యక్తులతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఘర్షణకు దిగారు. సదరు చెరువు యాజమానితో ఫోన్‌లో మాట్లాడారు. మృతుడి కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మృతుడు వెంకట్రావు చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రెండు పదుల వయస్సులోనే కుమారుడు మృతిచెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. రొయ్యల చెరువు యజమానుల నిర్లక్ష్యంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని బాధిత కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంకట్రావు అంత్యక్రియలు శుక్రవారం పూలబందలో జరిగాయి. గిరిజన ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకే వలస మరణాలు జరుగుతున్నాయని, మృతుడి కుటుంబానికి 25లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించాలని సిపిఎం నేతలు పి.సత్యనారాయణ,ఎం.ఎం శ్రీను డిమాండ్ మండల సిపిఎం నేతలు శుక్రవారం పూలబంద గ్రామానికి చేరుకుని రొయ్యల చెరువులో మృతి చెందిన వెంకట్ రావు మృతదేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను మండల వైస్ ఎంపీపీ పాటుబోయి సత్యనారాయణ సీపీఎం పార్టీ మండల నాయకులు పరామర్శించారు.

వైసీపీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు ప్రచారం

విశాలాంధ్ర-జి మాడుగుల : శుక్రవారం జి.మాడుగుల మండలం కుంబిడి సింగి పంచాయతీలో వెన్నెల, అండంగి సింగి, గద్దెరాయి, చింతల గొంది, కుంబిడిసింగి, ఊర్లమెట్టలి, గ్రామాల్లో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాడేరు నియోజక వర్గంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మన యువ నాయకుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అలాగే అరకు పార్లమెంట్ అభ్యర్థి గుమ్మా తనూజ రాణి గెలుపు కోసమై ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం జుమ్మా నమాజ్ సందర్భంగా అల్లూరి జిల్లా వైస్సార్సీపీ ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షులు షేక్ నాగూర్ బాబులి రాష్ట్రనీకి జగన్న ముఖ్య మంత్రి కావాలనీ పాడేరు నియోజకవర్గంలో లిమత్స్యరాస విశ్వేశ్వర రాజు ఎమ్మెల్యేగా గెలువాలనీ అలాగే అరకు పార్లమెంట్‌లో గుమ్మా తనూజ రాణి ఎంపీలిగా పార్లమెంట్‌కీ వెళ్లాలని ప్రత్యేక జుమ్మా నమాజ్. శుక్రవారం ఆయన చేశారు.

ఆంధ్ర ఊటీలో అదరగొడుతున్న ఎండలు

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు

విశాలాంధ్ర-అరకులోయ : ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆంధ్రఊటీ అందాల అరకులోయలో ఎండలు మండుతున్నాయి.అతి శీతల ప్రాంతంగా ప్రసిద్ధికెక్కిన ఆంధ్ర ఊటీ అరకులోయలో ఎండలు బగ్గుమంటుండడంతో ప్రజలు తల్లడిల్లుతున్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏప్రిల్ తృతీయ మార్థంలో ఎండలు మండుతుండడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు.గత కొన్నెళ్లలో మే మాసంలో ఇటువంటి పరిస్థితి ఎన్నడూ చూడలేదని స్థానికులు వాపోతున్నారు. అదరగొడుతున్న ఎండలకు తోడు ఉక్కబోతలు ఈ ప్రాంత ప్రజలను ఉక్కిరి బిక్కిరికి గురిచేస్తున్నాయి. మే మాసంలో ఇటువంటి ఎండలు అరకులోయ ప్రాంతంలో చూసి ఉండలేదని వృద్ధులు చెబుతున్నారు. ఏప్రిల్ చివరి మొదటి వారం నుండే అరకులోయ ప్రాంతంలో వర్షాలు కురిసేవని అయితే ఎనిమిది రోజుల నుండి వర్షాలు లేకపోగా ఎండలు బగ్గుమనడం ఆచార్యని గురి చేస్తుందని ఈప్రాంత ప్రజలు అంటున్నారు. ఆంధ్ర ఊటీ అంటేనే అందమైన ప్రకృతి దృశ్యాలకు పచ్చని చెట్లకు ఎత్తైన కొండలకు లోతైన లోయలకు గలగలపారే వాగులకు ప్రఖ్యాతి గాంచింది.అటువంటి అరకులోయ నేడు పచ్చదనం కోల్పోతూ పర్యావరణాన్ని ఎక్కిరిస్తూ మైదాన ప్రాంత వాతావరణాన్ని తలపిస్తూ స్థానికులకే కాకుండా పర్యాటకులను సైతం విస్మయానికి గురిచేస్తుంది.ఒకప్పటి అరకులోయ అంటే నిత్యం చల్లదనంతో ప్రశాంత వాతావరణంతో అందాల నిలయంతో దర్శనమిచ్చేది నేడు అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల పాలకుల నిర్లక్ష్యం వల్ల అరకు అందాలు అంతరించిపోతూ పచ్చని ప్రకృతి మాయమైపోతూ చక్కటి ప్రాంతానికి మాయని మచ్చగా నిలిచే విధంగా అరకు లోయ రూపుదిద్దుకుంటుంది.అరకులోయ ప్రాంతంలో ఉన్న పచ్చని చెట్లు నరికివేతగురికావడం కొత్తగా మొక్కలు నాటక పోవడం ఉన్న చెట్లను రక్షించుకోకపోవడం వలన ఆంధ్రఊటి పరిస్థితి విభిన్నంగా మారుతున్నాయి.ఈ కారణం వల్లనే వాతావరణంలో సమతుల్యం దెబ్బతిని అరకులోయలో ఎండలు బగ్గుభగ్గుమంటున్నాయి.భవ్యలో ఆంధ్ర ఊటీ అరకులోయ పేరు ముందు ఆంధ్రా ఊటీ కనుమరుగు అవ్వకుండా ఉండాలంటే ఇప్పటి నుండే పాలకులు తగు చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మొక్కలు నాటడం ఉన్న చెట్లను పరిరక్షించుకోవడం ఎక్కడికక్కడ పచ్చని చెట్ల పై గొడ్డలి వేటు వేయకపోవడం వంటి చర్యలు తీసుకుంటే కొంతవరకైనా అరకు లోయ ప్రాంతం పచ్చదనంతో ప్రకృతి అందంతో ఉంటుందని పర్యాటకులు, స్థానికులు, ప్రకృతి ప్రేమికులు అంటున్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌పై అవగాహన

విశాలాంధ్ర-అరకులోయ : పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటుపై అవగాహన పెంచుకోవాలని అరకు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కంఠబౌన్సుగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ స్టేషన్ అధికారులకు, ప్రిసైడింగ్ అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెసిలిటేషన్ సెంటర్ ఏవిధంగా ఏర్పాటు చేయాలి, పోస్టల్ బ్యాలెట్ స్వీకరణపై అవగాహన కల్పించారు. ఈనెల నాలుగో తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఫెసిలిటేషన్ సెంటర్‌కు ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం వెంకటేశ్వరరావు ఇన్చార్జిగా వ్యవహరిస్తారని చెప్పారు. ఫెసిలిటేషన్ సెంటర్లో అటే స్టేషన్ అధికారి, ప్రిసైడింగ్ అధికారి 2, ప్రిసైడింగ్ అధికారి 3,తో పాటు మరొకరు అందుబాటులో ఉంటారని చెప్పారు. అదేవిధంగా హెూం ఓటింగ్‌పై సెక్షన్ అందించాలి. హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణపై సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. రెండు మండలాలకు ఒక గదిని చొప్పున నియోజకవర్గంలోని ఆరు మండలాలకు మూడు గదులలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఫారం 13 ఎ డిక్లరేషన్, ఫారం 13బి-కవర్ ఏ, ఫారం 13 సి-కవర్ బి, ఫారం 13 డి- సూచనలు, బ్యాలెట్ పేపర్ పై సంపూర్ణ అవగాహనను కల్పించారు. ఈకార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఎస్ డి సి వివిఎస్ శర్మ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థాపితం:1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు
అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ కింది తెలుపబడిన
మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో
జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతం : కొయ్యూరు
సంప్రదించవలసిన నెం : యర్రయ్యరెడ్డి
7989138129,7386603589

జిల్లా అధికారులతో భారత ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-పార్వతీపురం : భారత ఎన్నికల కమీషన్ శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్ద, పార్లమెంటరీ నియోజకవర్గ పోలీసు పరిశీలకులు నయీం ముస్తఫా మన్సూరి, నాలుగు శాసన సభ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు రమాకాంత్ ప్రధాన్, పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు గుర్ కరణ్ సింగ్, శాసన సభ నియోజక వర్గాల వ్యయ పరిశీలకులు రమాకాంత్ ప్రధాన్ పాల్గొన్నారు. జిల్లాలో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లను, పర్యవేక్షణను వివరించారు.

ఈవీఎం యంత్రాలు పనితీరుపై పోలింగ్ సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-సీతంపేట : పాలకొండ నియోజక వర్గంలో పోలింగ్ విధులు నిర్వహించుటకు వేరే నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం ఐటిడిఏ మీటింగ్ హాల్ మరియు బాలికల గురుకుల పాఠశాలలో పోలింగ్ విధులపై శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. వీరికి మాస్టర్ ట్రైనీలు ఈవీయం యంత్రాల పనితీరు, మాక్ పోలింగ్ చేయు విధానం, నివేదికలు సమర్పించే వివిధ ఫారంల గురించి శిక్షణ ఇచ్చారు. ప్రిసైడింగ్ అధికారులు అడిగినా వివిధ సందేహాలను మాస్టర్ ట్రైనీలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థియితీ మద్దతుగా బోనెల అనూష సుడిగాలి ప్రచారం

విశాలాంధ్ర-పార్వతీపురం : టీడీపి ఎంఎల్ఏ అభ్యర్థి బోనెల విజయ్ చంద్రను గెలిపించాలని కోరుతూ ఆతని భార్య అనూష, సోదరి జ్యోతిలు పట్టణంలోని 1, 2వార్డులలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.టీడీపి అధినేతచంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో విడుదలచేసిన సూపర్ సిక్స్ పథకాలు గురించి ఇంటింటికీ వెళ్లి వివరించారు. మహిళలు సమస్యలను తెలుసుకుంటూ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

అంటిపేట, చినబోగిలిగ్రామాల్లో భద్రతా బలగాల ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం : ఎన్నికలు శాంతియుతంగాజరిగేందుకు, ఓటర్లు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకునేందుకు భద్రతా బలగాలు అందుబాటులో ఉంటాయని తెలియజేసేందుకు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పార్వతీపురం గ్రామీణ సిఐ రవికుమార్ తెలిపారు.మండలంలోని అంటిపేట, చిన భోగిల గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం భద్రతా బలగాలఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్నివీధులలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక పోలీస్ సిబ్బందితో పాటు భద్రతా బలగాలు ఉండి శాంతి భద్రతలు పర్యవేక్షణ చేస్తాయని చెప్పారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో, పెద్ద గ్రామాల్లో భద్రతబలగాలు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజేష్ పాల్గొన్నారు.

వృద్ధులకు మండుటెండల్లో పెన్షన్... టెన్షన్

విశాలాంధ్ర-కురుపాం : గత కొంతకాలంగా ఉదయం ఐదింటికే తలుపు తట్టి ఫించన్ పంపిణీ చేసిన వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేసి విధులకు దూరం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు,, వికలాంగుల పింఛను బ్యాంకు ఖాతా లో జమ చేయడం తో మండుటెండల్లో వృద్ధులు పెన్షన్ టెన్షన్... మొదలైంది. శుక్రవారం కురుపాం స్టేట్ బ్యాంక్, విశాఖ గ్రామీణ బ్యాంకు ముందు వేచి ఉన్న గిరిజన వృద్ధులు, వితంతువులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం వాట్సాప్ గ్రూప్‌లో హల్చల్ కావడం తో బ్యాంకు అధికారులు బ్యాంకు ల ముందు టెంట్‌లు ఏర్పాటుచేసి నీడ సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

గిరిజన చట్టాలు అమలు, రక్షణ కోసం కృషి చేస్తాం

గిరిశిఖర గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాలక రంజిత్‌కుమార్

విశాలాంధ్ర-సాలూరు రూరల్: సాధారణ ఎన్నికలలో అరుకు పార్లమెంటు స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గిరిజన సంఘం నాయకుడు పాలక రంజిత్ కుమార్ సాలూరు, మక్కువ మండలాల గిరిశిఖర గ్రామాలలో ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. సిరివర, తాడిపుట్టి, బాగుజోల, మెండంగి గిరిశిఖర గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజనులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో చాలా పర్యాయాలు గిరిశిఖర గ్రామాలలో నివసిస్తున్న వారి సమస్యల పరిష్కారం కోసం ఐటిడిఏ వేదికగా పోరాటం చేశామన్నారు.గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిపూర్ణమైన అవగాహన ఉందన్నారు.గిరిజన సంఘాల నాయకుడుగా గిరిజనులకు మేలు చేయాలనే లక్ష్యంతో అరుకు పార్లమెంటు స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. ఎన్నికల సంఘం తనకు బిస్కెట్ గుర్తుని కేటాయించిదని, రాబోవు సాధారణ ఎన్నికలలో గిరిజనులంతా బిస్కెట్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.తనని గెలిపిస్తే గిరిజన చట్టాలు అమలు, రక్షణకై కృషి చేస్తానన్నారు. గిరిశిఖర గ్రామాలకు మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తానన్నారు. గిరిజన విద్యార్థుల మరణాల నివారణకు చర్యలు తీసుకుంటానన్నారు. విద్య ఉపాధి అవకాశాల కోసం ఉద్యమిస్తామన్నారు. ఐటిడిఏల బలోపేతంతో పాటు జిల్లా కేంద్రాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో తనతో పాటు గిరిజన సంఘాల నాయకులు తాడంగి సాయిబాబు, ఉర్లక నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

దోమల వ్యాప్తి నియంత్రణకు డ్రైడే కీలకం

విశాలాంధ్ర-బెలగాం : దోమల వ్యాప్తి నియంత్రణకు డ్రైడే కీలకమని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. పార్వతీపురం మండలంలో డికె పట్నం, ఎన్. ములగ గ్రామాల్లో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. సిబ్బందితో కలసి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు పరిశీలించి దోమల లార్వా ఎక్కడైనా వృద్ధి చెందుతుందా అని తనిఖీ చేశారు. అదేవిధంగా జ్వర లక్షణాలతో ఎవరైనా ఉన్నారా అని ఆరా తీశారు. గ్రీన్‌అంబాసిడర్స్ కాల్వలో చెత్త తీయడాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ వలన దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ తదితర జ్వరాలకు కారణమవుతాయని, కాల్వల్లో చెత్త వేయరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వీటిని లక్ష్యంగా చేసుకొని డ్రైడే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరూ పాటించాలని అక్కడ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సిబ్బందితో సమీక్ష జరిపి డ్రైడే పటిష్ట నిర్వహణకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలన్నారు. డ్రైడే వివరాల ఆన్లైన్ నమోదు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ సూర్యనారాయణ, పంచాయతీ సెక్రటరీలు కె. తిరుపతిరావు, శ్రీలక్ష్మీ, కార్యాలయ సిబ్బంది బి. ప్రసాదరావు, హెల్త్ సూపర్ వైజర్ కృష్ణ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదవాడు భవిష్యత్ మారాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలి

వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డి పద్మావతి

విశాలాంధ్ర-సాలూరు రూరల్ : పేదవాని భవిష్యత్ మారాలన్నా, లంచాలు, వివక్షలేని పాలన కొనసాగాలన్న ప్రతీ ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైకాపా ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని జిల్లా వైకాపా మహిళా అధ్యక్షురాలు, గ్రంధాలయ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి అన్నారు. గడపగడపకు ప్రచారంలో భాగంగా శుక్రవారం కురుకూటి పంచాయతీ కేంద్రంతో పాటు పెద బారిగాం, చినబారిగాం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రచారం నిర్వహించడంతో పాటు వైకాపాకు ఓటు వెయ్యాల్సిన ఆవశ్యకతను వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా,వాలంటీర్ లు ఇంటికి వచ్చిన ఫించన్ పంపిణీ చేయాలన్నా మరొకమారు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి ని చేయాలని ఓటర్లను కోరారు. వైకాపా జిల్లా కార్యదర్శి దండి శ్రీను మాట్లాడుతూ వివాదరహితుడు, మచ్చలేని నాయకుడు అయిన రాజన్నదొర ను మరొకమారు ఎమ్మెల్యే గా ఎన్నుకోవాలన్నారు. గిరిజన గ్రామాలలో మౌళికవసతుల కల్పనకు విశేష కృషిచేసిన ఘనత రాజన్నదొరకు దక్కుతుందన్నారు. గత ఎన్నికలలో కురుకూటి పంచాయతీ నుండి అందించిన మెజారిటీని మించి ఈ దఫా అధిక మెజారిటీ అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సర్పంచ్ ప్రతినిధి వంతల అప్పారావు, సాంబమూర్తి, సర్పంచ్‌లు గొర్లె సత్యవతి, నూకయ్య ఎంపిటిసిలు సుబ్బు, అమల, సీనియర్ నాయకులు రాజారావు, సువార్తరావు, సువ్వాడ గణేష్, కొండగొర్రి ఉదయ్, పూసూరి రాంబాబు, పరిమళ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి ఎదురు దెబ్బ... టిడిపిలో చేరిన వంద కుటుంబాలు

విశాలాంధ్ర-కొమరాడ : ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతో టిడిపిలోకి వలసలు జోరుగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మండలంలో నయా పంచాయతీకి చెందిన సర్పంచు పాటు ఎంపీటీసీతో సుమారు 100 కుటుంబాలు టిడిపి పార్టీలోకి చేరాయి. నాగావళి నది అవల ఉన్న మాదిలింగి గ్రామంలో శుక్రవారం జరిగిన బూత్ స్థాయి కమిటీ సమావేశానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు సూచనలు సలహాలు బూత్ కమిటీలకు తెలియజేశారు. మండల అధ్యక్షులు ఎస్ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో మారుమూల గిరిజన పంచాయతి అయిన నయా పంచాయతీకి చెందిన సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులతో పాటు 100 కుటుంబాలకు పైగా వైసీపీ నుంచి టిడిపి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలకు వచ్చిన 100 కుటుంబాలను వీరేష్ చంద్ర దేవ్ పార్టీలోకి కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరేష్ దేవ్ మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో నియోజకవర్గ కనీసం అభివృద్ధి కూడా జరగలేదని అన్నారు. నియోజవర్గంలో దీర్ఘకాల సమస్యగా ఉన్న సమస్యలు కూడా కనీసం పట్టించుకునే పరిస్థితి స్థానిక ఎమ్మెల్యేకు లేదని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో టిడిపి ఓటు బ్యాంకులు బాగా పెరగాయని ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో అధిక మెజార్టీతో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని తో ఇక జగదీశ్వర్ ని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోను పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నంగి రెడ్డి మధుసూదన్ రావు, మాజీ వైస్ చైర్ పర్సన్ గులిపిల్లి సుదర్శన్ రావు, దేవకోటి వెంకట నాయుడు, పి వెంకట్ నాయుడు, బిడ్డికి తమ్మయ్య తిరుపతి నాయుడు బి వేణుగోపాల్ టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వైఎస్ఆర్సీపీ అభ్యర్థి జోగారావు ప్రచారం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని బర్లి సుభద్ర, పనుకువలస, శివరాంపురం, చెల్లింపేట, మిర్తివలస, వెంగాపురం, తుమరాడ, రావివలస, అరసాడ గ్రామాలలో వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థి అలజింగి జోగారావు శుక్రవారం ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఆయనకు ఘనస్వాగతం పలికారు. మేళతాళాలతో, తప్పెట గుళ్ళతో, డప్పులతో ప్రచారాన్ని నిర్వహించారు.మహిళలు హారతులు ఇచ్చి కుంకుమబొట్టు పెట్టీ ఆశీస్సులు అందజేసారు. గత 59నెలల వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. తాను ఎల్లపుడూ అందుబాటులో ఉండి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, చేసిన సేవలు గుర్తించి రెండు ఓట్లు సీలింగ్ ఫ్యాన్ కు వేసి గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రెడ్డి శ్రీరామమూర్తి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-సీతానగరం: సిపిఎం నేత రెడ్డి శ్రీరామమూర్తి చేసినసేవలు మరువలేనివని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఎం, సీపీఐ తదితర వామపక్షాలనేతలు తెలిపారు. దివంగత రెడ్డి శ్రీరామమూర్తి తృతీయ వర్ధంతి సందర్భముగా మండలంలోని రెడ్డివానివలస గ్రామంలో (శ్రీరామమూర్తిగారి స్వగ్రామంలో) వర్ధంతిసభను నిర్వహించారు. సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ఇతర జిల్లానాయకులు, వివిధ మండలనాయకులు,సిపిఎం, సీపీఐ కమ్యూనిస్టు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

పలువురు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-బలిజిపేట : పార్వతీపురం పురపాలక సంఘంలోని కొత్తవలస 9వ వార్డుకు చెందిన దేవకోటి శంకర్రావు(పండు), బలిజిపేట మండలంలోని నారాయణపురం,తుమరాడ, బర్లి గ్రామాల నుంచి పలువురు టీడీపి ఎంఎల్ఏ అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బలిజిపేట మాజీ జడ్పీటిసి మండలరాధ తదితరులు పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పెంకి వేణునాయుడు, రామ్మోహన నాయుడు, మండల బూరాడ రామ్మోహనరావు, ఎగిరెడ్డీ నాని, అక్కెన జగన్మోహనరావు, మండల పెదపాపి నాయుడు మండల ప్రకాష్, మీసాల మనోహర్ నాయుడు వెంకి రామ్మోహనరావు ,సాదురాంబాబు, గుల్ల బాబ్జి, పైల ప్రసాద్ సీతానగరం నాయకులు సాల హరి , దామినేని భాను ప్రసాద్, కండ్యాన, ప్రసాదరావు, యాల్ల రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర-బలిజిపేట : టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడిపార్టీల అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్వతీపురం నియోజక వర్గం ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారంనాడు మండలంలోని నారాయణపురం, తుమరాడ, వెంగా, బలిజిపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు .ఆయనకు ఘనస్వాగతం పలికి మహిళలు కుంకమునుదిద్ది ,హారతులిచ్చి ఆశీస్సులు అందజేశారు .టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసేందుకు, తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు, కొత్తపల్లి గీతను ఎంపీగా గెలిపించేందుకు అంతాకష్టపడి పని చేయాలని కోరారు. టిడిపి మేనిఫెస్టోను వివరించారు. వైఎస్ఆర్సిపి హయాంలో రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడినట్లు, పార్వతీపురం నియోజకవర్గంలో కూడా గత ఐదేళ్లుగా జరిగిన అభివృద్ధి ఏమీలేదని తెలిపారు. ఎన్నికలు దగ్గర పడుతున్న అంతా కలిసికట్టుగా కష్టపడి పనిచేసే పార్టీ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండే ఎండలను లెక్కచేయక ప్రచారాన్ని కొనసాగించడం గమనార్హం. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పెంకివేణునాయుడు, రామ్మోహన నాయుడు,మండల బూరాడ రామ్మోహనరావు, ఏగిరెడ్డీ నాని, అక్కెన జగన్మోహనరావు, మండల పెదపాపి నాయుడు మండల ప్రకాష్, మీసాల మనోహర్ నాయుడు,పెంకి రామ్మోహనరావు ,సాదురాంబాబు, గుల్ల బాబ్జి, పైల ప్రసాద్ సీతానగరం నాయకులు సాల హరి, దామినేని భాను ప్రసాద్,కండ్యాన,ప్రసాదరావు, యాల్ల రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా

జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట : మండలం తొత్తడి, మధ్య తొత్తడి, కిండంగి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉమ్మడి పార్టీల జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయక్రిష్ణ ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్లి ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని నిమ్మక జయకృష్ణ ప్రజానీకాన్ని కోరారు. మిమ్మల్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత అవసరం స్థానిక సమస్యలకు చక్కనైన పరిష్కారం మీరే అనే స్థానిక పెద్దలు మహిళలు జయ కృష్ణ గారికి మద్దతు తెలియజేస్తామని ఆయనతో అన్నారు జై జనసేన జై నిమ్మక అంటూ నినాదాలు చేస్తూ గాజు గ్లాస్ గుర్తుకే ఓటు వేస్తామని నిమ్మక జయకృష్ణ గారికి స్థానిక ప్రజానికం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిమ్మక నాగేశ్వరావు,క్లస్టర్ ఇంచార్జ్ నిమ్మక చంద్రశేఖర్, సవర గంగయ్య సర్పంచ్, జనసేన నాయుకులు కుండంగి శ్రీకాంత్, జనసేన నాయుకులు ఉపేంద్ర, పాలక ఆదినారాయణ, పాలక లక్ష్మణ్ రావు, సవర అనిల్, నిమ్మక కాంతారావు, సవర క్రిష్ణ,నిమ్మక క్రిష్ణ,మహాశక్తి ప్రచార కర్త నిమ్మక రోజా, నిమ్మక ధమయంతి ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శెట్టి గంగాధర్ గెలుపునకు ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : అరకు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టి. గంగాధర్ స్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండలంలో గల అరకు సంత బయలు లోని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచార ర్యాలీని నిర్వహించారు. స్థానిక నాయకుడు శెట్టి. గంగాధర్ స్వామి గెలుపుతోనే అరకు నియోజకవర్గ%శీ% అభివృద్ధి చెందుతాదన్నారు. అనంతరం సంతలో భారీ ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పరుశురాం నాయకులు మధుర రావు సులోచన అప్పారావు దయానిధి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పాచిపెంట మండలంలో సంధ్యారాణి సుడిగాలి పర్యటన

టిడిపిలో పలువురు చేరిక

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఉమ్మడి అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు .ప్రతి ఇంటికి వెళ్లి మీ తోబుట్టుగా నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. తెలుగుదేశం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. తెలుగుదేశం తనే ప్రజలకు మేలు చేకూరుతుందని ఆమె అన్నారు. వైకాపా ప్రభుత్వంలో నిత్యావసర వస్తువులు ధరలు పెరిగి సామాన్యులకు అందుబాటులో లేవని అన్నారు .ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి కూటమి అభ్యర్థిగా నన్ను ఎంపీ అభ్యర్థిగా గీతను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో రానున్నది కూటమి ప్రభుత్వమేనని ఆమె అన్నారు. గతంలో అమలు చేసిన పథకాలతో పాటు చేసిన సూపర్ సిక్స్ పథకాల వలన ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఆమె అన్నారు. మండలంలో గల కోటికి పెంట కేసలి కోడి కాళ్ళ వలస కర్రీవలస తోటవలస గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు వైసీపీకి కంచుకోటగా ఉన్న కోటికి పెంట గ్రామం నుండి 200 మంది టిడిపి కండువాలు వేసుకొని పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో సలాది సత్యనారాయణ మర్రి మహేష్ మర్రి మోహన్రావు మర్రి అప్పలనాయుడు పంట్ల రామారావు తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీలో చేరి సంధ్యారాణి గెలుపుకు మేమంతా కృషి చేస్తామని అన్నారు.

నేడే మండల సర్వసభ సమావేశం

విశాలాంధ్ర-చింతపల్లి : నేడు నిర్వహించే మండల సర్వసభ సమావేశానికి అధికారులందరూ హాజరు కావాలని ఎంపీడీవో వి.వీరసాయిబాబు అన్నారు. అల్లూరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి విజయ్ సునీత ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళిని దృష్టిలో పెట్టుకొని మండల సర్వసభ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయి ఉన్నత అదికారులు అభివృద్ధి పనులపై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని ఆయన తెలిపారు.

బిజెపిలో చేరిన డిసిసి అధ్యక్షుడు సింహాచలం

విశాలాంధ్ర-పార్వతీపురం : మన్యం పార్వతి పురం జిల్లా డిసిసి అధ్యక్షుడు నిమ్మక సింహాచలం కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని పిసిసి అధ్యక్షురాలు షర్మిల కు పంపారు. బిజెపి లో ప్రధాన మంత్రి మోడి సంక్షేమ విధానాలు నచ్చి బిజెపి లో చేరుతున్నట్లు ప్రకటించారు. మన్యం జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి గడ్గరీ, బిజెపి అరకు కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత సమక్షంలో సింహాచలం బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గడ్గరీ సింహాచలం మెడలో బిజెపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అరకు పార్లమెంట్ బిజెపి కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత గెలుపు కృషి చేస్తానని సింహాచలం చెప్పారు

పశుసంపదపై రైతాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

జిల్లాపశువైద్యాధికారి డాక్టరు మన్మదరావు

విశాలాంధ్ర-సీతానగరం : పశు సంపదపై రైతాంగం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్ .మన్మధరావు పిలుపునిచ్చారు. శుక్రవారంనాడు స్థానిక పశు వైద్య కేంద్రంలో సీతానగరం, బలిజిపేట మండలాల పశువైద్యాధికారులు, పశువైద్య సచివాలయాల సహాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. వేసవి దృష్ట్యా పశుసంపదపై రైతులు దృష్టి సారించేలా వారిని అవగాహన కల్పించాలని కోరారు. కృత్రిమ గర్భాధారణ ప్రగతిని సమీక్షించారు. వేసవికాలంలో పశువులకు వ్యాధులు సంక్రమించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. టీకాల కార్యక్రమాల గురించి చర్చించారు. మానవతా దృక్పథంతో పశువుల కోసం చలివేంద్రాలు ఏర్పాటుచేసే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డాక్టర్ ప్రసాదరావు, ఏడీలు డాక్టర్ నీలయ్య, డాక్టర్ చింతాడ దీనకుమార్ , సీతానగరం బలిజిపేట పశువైద్యులు ఎస్ రామారావు గణేష్ వివిధ సచివాలయాల పశువైద్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్ జూన్29కి వాయిదా

రెండవ అదనపు జిల్లా జడ్జి.దామోదరరావు

విశాలాంధ్ర-బెలగాం : మే11న జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 11వ తేదీ రెండవ శనివారం, 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు, అధిక ఎండలు దృష్ట్యా ఈనిర్ణయం తీసుకోవడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమం జూన్ 29వ తేదీకి మార్చడం జరిగిందని, కక్షిదారులు అందరూ గమనించి జూన్ 29వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆ ప్రకటనలో కోరారు.

రంప గడ్డపై ఎర్రజెండా ఎగరేస్తాం : సీపీఎం అభ్యర్థి లోతా

విశాలాంధ్ర-వి.ఆర్. పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా విలీన ముంపు మండలాల్లో పోలవరం నిర్వాసితులను గత ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ పార్టీ అబద్ధపు అమలు చెయ్యలేని హామీలతో నిలువునా..ముంచిందని రంపచోడవరం నియోజక వర్గ సీపీఎం అభ్యర్థి లోతా.రామారావు ఆరోపించారు.మండల కేంద్రంలో ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం వి.ఆర్.పురం విచ్చేసిన సందర్భంగా పత్రిక సమావేశం ఏర్పటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్వాసితులకు ఆర్&ఆర్ ప్యాకేజీ పది లక్షల యాభై వేలు ఇస్తామని ,ఎకరా భూమికి ఒక లక్షా పదిహేను వేల రూపాయలు తీసున్న వాటికి అదనంగా మూడున్నర లక్షల రూపాయలు ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకొని ఐదు సంవత్సరాల కాలంలో ఒక్కరికీ కూడా చెప్పిన విధంగా పరిహారం అందించలేక పోయిన వైఎస్ఆర్సీపీ పార్టీ ఏమొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని విమర్శించారు.అలానే కొన్ని గ్రామాలను ఆర్ఆర్‌లో చేర్చుతామని నమ్మించి బూటకపు సర్వేలలో కాలం వెళ్లదీశారని దుయ్యబట్టారు. ప్రచారానికి గ్రామాల్లో వచ్చిన ఎంఎల్ఏ, ఎంఎల్సీలను ప్రజలు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక ప్రజలకు ఏం చేయాలో తెలియక తికమికపడుతున్నారని ఆయనఅన్నారు. మీ అభద్దాల పాలనకు సమయం అయిపోయిందని, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని డోర్ డెలివరిలకు కాలం చెల్లిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సోయం చినబాబు జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు పంకు సత్తిబాబు, గుండుపూడి లక్ష్మణ్‌రావు, శీరపు తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జ్వర బాధితులు కచ్చితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలి
దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డీకే.హిమబిందు

విశాలాంధ్ర-సీలేరు : ఆదివాసీలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తం ఉండాలని, జ్వర బాధితులు కచ్చితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే. హిమబిందు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తూరుకోట గ్రామంలో వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఆదివాసీలు జ్వరాలతో బాధపడుతున్నారనే విషయాన్ని ఆశ కార్యకర్త విజయ కుమారి వైద్యాధికారికి సమాచారం ఇవ్వడంతో వెనువెంటనే ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మాదిగమల్లు గ్రామం వరకు వైద్యాధికారి, వైద్య సిబ్బంది అంబులెన్స్‌లో వెళ్లి, అక్కడ నుంచి వాగులు, వంకలు దాటుకుంటూ కాలినడకన గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో 90మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 40 మంది జ్వర బాధితులకు రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాధుల సీజన్ కావడంతో గ్రామాల్లో జ్వరాలు, అతిసార ప్రబలే అవకాశం ఉందన్నారు. వ్యాధి సోకిన వెంటనే ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు. జ్వర బాధితులకు మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలన్నారు. వ్యాధులు ప్రబలిన గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సకాలంలో మెరుగైన చికిత్సలు అందిస్తున్నామన్నారు. ఆదివాసులు నాటువైద్యం పసర మందులు జోలికి వెళ్ళరాదు అన్నారు. పసర మందులు వాడడం వల్ల వ్యాధి తీవ్రత పెరుగుతుందని, ప్రాణాలకు నష్టం కలిగే అవకాశం ఉందని ఆమె తెలిపారు. గర్భిణీలు ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని, కాన్పు సమయానికి ఐదు రోజుల ముందు ఆసుపత్రిలో చేరాలని ఆమె తెలిపారు. ఈనెల 8న కుటుంభ నియంత్రణ శస్త్ర చికిత్స దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈనెల 8వ తేదీన ప్రత్యేక కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని వైద్యాధికారి డీకే.హిమబిందు తెలిపారు. అధిక సంతానం వల్ల మహిళల్లోనూ, చిన్నారుల్లోనూ అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారని ఆమె తెలిపారు. అధిక సంతానం కలిగిన పురుషులు శిబిరానికి వచ్చి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకోవాలని ఆమె తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ అసిస్టెంట్ అప్పారావు, ఏఎన్ఎంలు మత్స్య కొండ, సీతమ్మ పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న రెబల్ అభ్యర్థి సమర్ది భవాని

విశాలాంధ్ర-అరకులోయ : అరకు నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సమర్ధి భవాని ప్రచారంలో దూసుకుపోతున్నారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపటం తన వల్లే సాధ్యమని అరకు నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న సమర్ది భవాని పేర్కొన్నారు. శుక్రవారం దుంబ్రిగూడ మండలం అరకు సంతబయలు నుంచి అరకులోయ మండల కేంద్రం వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ ను నిర్వహించారు. యువకులు నాయకులు మహిళలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అరకు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దూసుకుపో తున్న ప్రెజర్ కుక్కర్ గుర్తు ఇండిపెండెంట్ అభ్యర్థి సమర్ది భవాని ఆంధ్ర రాష్ట్ర శాసనసభ రాబోయే ఎన్నికల్లో అరకు నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థి సమర్ది మండలంలోని ఆయా గ్రామాల్లో తన ప్రచారంలో నిర్వహించారు. గెలుపే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడుతూ ప్రజల మధ్యలో మరోవైపు ఆమె భర్త సమర్ది భాస్కరరావు కూడా జోరుగా ప్రచారం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం అమలు, పీసా చట్టం, జీవో నెంబర్ 3 పునరుద్ధరణ, హైడ్రో పవర ప్రాజెక్టకు అడ్డకట్టుగా ఉండేందుకు ముందంజలో ఉంటానన్నారు. గిరిజనుల నిరుద్యోగులకు నూటికి నూరు శాతం ఉపాధి అవకాశాలు కావాలంటే జీవో నెంబర్ మూడు సాధనకై ఇండిపెండెంట్ అభ్యర్థి అయిన సమార్ది భవాని ప్రెజర్ కుక్కర్ ఓటేసి గెలిపించాలని చెప్పారు. అందరి కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని తనను జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో గిరిజన ప్రజలు మద్దతుగా నిలిచి ఆశీర్విదిస్తే అరకు నియోజకవర్గ గిరిజన గ్రామాల అభివృద్ధి చేస్తారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ అమ్మవారి సంబరాన్ని విజయవంతం చేయండి

ఈనెల 6,7, 8 తేదీలలో చింతపల్లి గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి సంబరం
సంబరాన్ని నిర్వహణకు భక్తులు ఆర్థిక సహాయం చేయండి
ముత్యాలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వినాయకరావు, బేతాళుడు విజ్ఞప్తి

విశాలాంధ్ర-చింతపల్లి : ఈనెల 6, 7, 8 తేదీలలో నిర్వహించ తలపెట్టిన చింతపల్లి గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి సంబరాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పసుపులేటి వినాయకరావు, పెద్దిరెడ్ల బేతాళుడు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ ఆరవ తారీఖున సుర్ల వారి (పూజారి) ఇంటి నుంచి శతకం పట్టు వద్ద నిలుపుట, 7న ముత్యాలమ్మ అమ్మవారి గరగలను గ్రామ పురవీధులలో ఊరేగింపు జాగరణ నిర్వహించనున్నామని, 8న ముత్యాలమ్మ అమ్మవారికి పసుపు, కుంకుమాలు సమర్పించి శతకం పట్టు నుంచి ముత్యాలమ్మ అలయం వరకు డప్పు, వాయిద్యాలతో భారీ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సంబరాన్ని నిర్వహించుటకు భక్తులు విరివిగా ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి సంబరాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాటిపాకల రమేష్, నాగేశ్వరరావు, పద్మనాభం, సుర్ల వీరేంద్ర కుమార్, తాడి రమణ, సిరిసపల్లి లోవరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ప్రచార హోరు

బీఎస్పి ఎంపీఐ ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాలాంధ్ర-సీతంపేట : పాలకొండ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావాలంటే బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ ఎంపీ అభ్యర్థి వారం ఆవశ్య లహరి మరియు పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పూయక భాను చందర్ కి "ఏనుగు" గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వెయ్యాలి అని గిరిజన గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తమకు ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. గిరిజన అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్ని గ్రామాలకు రహదారి, తాగునీరు, విద్యా, వైద్యం, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.